




# DD9 వార్త

తెలుగు దినపత్రిక



## ఆస్కార్ కొత్త రూల్స్.. నటులకు సూపర్ గుడ్ న్యూస్




సంపుటి : 02 సంచిక : 273 | హైదరాబాద్, మే, ఆదివారం 03, 2026 | పేజీలు : 04 వెల : 3.00

# 'రీయింబర్స్‌మెంట్'లో కీలక మార్పు

**ఇప్పటివరకు కాలేజీల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్న ప్రభుత్వం**
**ఇకపై అర్హులైన విద్యార్థులకు డీబీటీ పద్ధతిలో ఫీజు మొత్తం చెల్లింపు**
**తమ బ్యాంకు ఖాతాల్లోకి**
**వచ్చిన డబ్బును కాలేజీలకు విద్యార్థులు చెల్లించేలా నిబంధన**
**ఆధార్ ఆధారిత హాజరు వ్యవస్థ తప్పనిసరిగా అమలు**
**మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం**
**పేదలు ఉన్నత చదువులకు దూరం**
**కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన వైఎస్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

పోస్టు మెట్రిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇప్పటివరకు కాలేజీల బ్యాంకు ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని జమ చేస్తున్న ప్రభుత్వం.. ఇకపై ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్(ఏపీబీఎస్) ద్వారా నేరుగా విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాకే డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో ఫీజు మొత్తాన్ని బదిలీ చేయనుంది. వాస్తవానికి 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు డీబీటీ పద్ధతిలోనే ఫీజును చెల్లిస్తుండగా.. తాజాగా ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థులకు కూడా డీబీటీ పద్ధతిలోనే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఉత్తర్వులు (జీఓఎంఎస్ నం.7) జారీ చేశారు. కొత్త విధానాన్ని 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**పేద విద్యార్థులకు వైఎస్ భరోసా..**

పేదరికం కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో 2008లో అప్పటి సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే విద్యార్థికి ఇచ్చే మొత్తాన్ని కాలేజీ బ్యాంకు ఖాతాలో జమ చేసేలా అప్పట్లో అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. తద్వారా కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి పడకుండా చూడాలనే ఉద్దేశంతో

..మిగతా 2లో

# సర్వోదయ తెలంగాణే లక్ష్యం

**కల్వకుంట్ల కవిత వెల్లడి**
**'తెలంగాణ రక్షణ సేన'పై కీలక వ్యాఖ్యలు**
**'పాంచజన్యం'తో కవిత సమరశంఖం**
**ఐదు కీలక ప్రాధాన్యత అంశాల వెల్లడి**
**యథావిధిగా 'తెలంగాణ జాగృతి'**
**సేవా కార్యక్రమాలు**
**ప్రైవేటు విద్యాసంస్థల్లో**
**చదివేవారికీ 'ఉచిత విద్య'**
**క్యాన్సర్ వంటి**
**వ్యాధులకు పూర్తిస్థాయి ప్రభుత్వ వైద్యం**
**రైతు ప్రాణాలకు విలువిచ్చేలా పాలనకు హామీ**
**రూ. 20 కోట్ల వరకు ఉపాధి రుణాలు..**
**'జెన్ జీ' యువతే మా బలమన్న కవిత**
**సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ**
**అణగారిన వర్గాలకు గృహ యోగం**




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తి ఉద్భవించింది. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ వేదిక 'తెలంగాణ రక్షణ సేన' పేరును అధికారికంగా వెల్లడించారు. అన్ని అడ్డంకులను అధిగమించి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఈ పార్టీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. 'సర్వోదయ తెలంగాణ' నిర్మాణమే లక్ష్యమని, అమ్మలాంటి పాలన అందిస్తామని కవిత ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**పాంచజన్యం: ఐదు సూత్రాల ప్రణాళిక**

తెలంగాణ రక్షణ సేన తన రాజకీయ ప్రస్థానాన్ని ఐదు ప్రధాన స్తంభాలపై నిర్మించనుందని కవిత స్పష్టం చేశారు. దీనికి ఆమె 'పాంచజన్యం' అని నామకరణం చేశారు. ప్రస్తుతం ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని, దీనివల్ల సామాన్యుడికి పొదుపు అన్నదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లోనే కాకుండా, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకునే వారికి కూడా ఉచిత విద్య అందించేందుకు తాము పక్కా లెక్కలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైద్యం విషయంలో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేక పేదలు ప్రాణాలు వదులుతున్నారని, తమ ప్రభుత్వం వచ్చాక ఎంత ఖరీదైన వైద్యమైనా ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు.

**అన్నదాతకు ఆత్మగౌరవం.. యువతకు ఉపాధి**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని కవిత విమర్శించారు. కొనుగోలు కేంద్రాల

..మిగతా 2లో



## ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ కోవర్ట్

**ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్ రెడ్డి**
**శ్రద్ధ చూపిస్తున్నారన్న అర్వింద్**
**ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ మనుషులనే**
**ఉద్యోగులుగా కొనసాగిస్తున్నారని విమర్శ**
**కాళేశ్వరం కంటే ఉత్తమ్ శాఖలో**
**ఎక్కువ అవినీతి జరుగుతోందని ఆరోపణ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గ్యాస్ ధరల పెరుగుదలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలను 'పిల్ల చేష్టలు'గా

..మిగతా 2లో

## చెరువుల రక్షణే హైడ్రా లక్ష్యం

సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని తేల్చాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు హైకోర్టు ఆదేశం
ఫాతిమా విద్యాసంస్థల భవనాలకు అనుమతులు ఉన్నాయో లేదో తేల్చనున్న అధికారులు
ఇప్పటివరకు రూ. 80 వేల కోట్ల విలువైన 2,093 ఎకరాల భూమిని కాపాడిన 'హైడ్రా'
బతుకమ్మకుంట స్థలం తనదన్న సుధాకర్ రెడ్డి వాదనను కొట్టివేసిన కమిషనర్ రంగనాథ్
చెరువుల్లో ఇళ్లు కోల్పోయే పేదలకు 'డబుల్ బెడ్ రూం' ఇళ్ల కేటాయింపునకు ప్రతిపాదన
పెద్దలే వెనుక ఉండి పేదలతో గుడిసెలు వేయిస్తున్నారు హైడ్రా కమిషనర్ వెల్లడి
పర్యావరణ పరిరక్షణ కోసమే చెరువుల పునరుద్ధరణ.. వేడిగాలుల నివారణే లక్ష్యం
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బతుకమ్మకుంట వద్ద కంచె, బోర్డుల తొలగింపు పూర్తి



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

భాగ్యనగరంలోని చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూములను కబ్జాకోరుల నుంచి విడిపించడమే ధ్యేయంగా పని చేస్తున్న 'హైడ్రాస తన దూకుడును కొనసాగిస్తోంది. పాతబస్తీలోని ఫాతిమా విద్యాసంస్థల నిర్మాణాలకు సంబంధించి హైకోర్టు కీలక ఆదేశాలు

..మిగతా 2లో

## ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వంద రోజుల్లో రూ.6 వేల కోట్ల నిధులు**
**సీఎం రేవంత్ రెడ్డి భారీ వరాలు**
**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం**
**రూ.6 వేల కోట్ల విడుదల**
**జూన్ 1 నాటికి ఉద్యోగులందరికీ**
**ఆరోగ్య భద్రత కార్డులు**
**పీఆర్సీ నివేదిక అందగానే ఫిట్‌మెంట్‌పై**
**ప్రభుత్వం తక్షణ నిర్ణయం**
**ప్రతి నెలా 1వ తేదీనే వేతనాల చెల్లింపు -**
**ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం**
**వైద్య విధాన పరిషత్‌లోని**
**13,100 మంది ఉద్యోగుల క్రమబద్ధీకరణ**
**రెండు నెలలకోసారి గుర్తింపు**
**సంఘాలతో ప్రభుత్వ సమీక్షా సమావేశాలు**
**గందరగోళం లేని టీచర్ల బదిలీలు..**
**స్వేచ్ఛగా సంఘాల ఎన్నికల నిర్వహణ**
**రికార్డు స్థాయిలో 67,760**
**ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు పూర్తి**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల అత్యంత స్పష్టమైన విధానం ఉందని, వారి సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీ, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించిన కీలక సమావేశంలో సీఎం పలు సంచలన నిర్ణయాలను ప్రకటించారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం వంద రోజుల్లో రూ. 6 వేల కోట్లు

..మిగతా 2లో

## ఆ నలుగురు ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్ అయ్యారా?

**విపక్షాల దాడికి సర్కార్ నుంచి**
**రియాక్షన్ ఉండటం లేదన్న టాక్**
**మాకెందుకులే అన్నట్లు మంత్రులు, ఎమ్మెల్యేలు**
**గతంలో రెగ్యులర్‌గా గాంధీభవన్‌కు మంత్రులు**
**ఇప్పుడు ఒకరిద్దరు మంత్రుల నుంచే రియాక్షన్స్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కాంగ్రెస్ ఎమ్మెల్యేల వ్యవహారం చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్టే ఉందా? ఏపని అయినా...చెబితే.... ముందుకు తోస్తే తప్ప చేయడం లేదా? ఏమున్నా సరే... ఆ నలుగురైదుగురు చూసుకుంటారులే... మనకెందుకన్నట్లు నిర్లక్ష్యంగా ఉంటున్నారా? అలాంటి వాళ్ళకు ఇటీవల సీఎం రేవంత్ క్లాస్ పీకారా? చాలా మంది శాసనసభ్యులు సీఎం క్లోజ్ మానిటరింగ్‌లోకి వచ్చేశారా? ఎమ్మెల్యేల విషయమై కాంగ్రెస్‌లో జరగుతున్న చర్చ ఏంటి?

..మిగతా 2లో

## ఫోన్లలో 'టింగ్ టింగ్' మంటూ డేంజర్ సైరన్

**ఆందోళన వద్దు.. ఇది కేంద్రం చేస్తున్న భారీ విపత్తు పరీక్ష**
**దేశవ్యాప్తంగా 'సెల్ బ్రాడ్ కాస్ట్ అలర్ట్ సిస్టమ్' ప్రయోగాత్మక పరీక్ష**
**అలర్ట్ సందేశం వచ్చినప్పుడు మొబైల్‌లో పెద్ద బీప్ సౌండ్ - యూజర్ల షాక్**
**తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో స్క్రీన్‌పైకి ఫ్లాష్ మెసేజ్‌లు**
**ఒకటికంటే ఎక్కువసార్లు సైరన్ మోగే అవకాశం - విస్మరించాలని సూచన**
**విపత్తు నిర్వహణలో స్వదేశీ సాంకేతికత.. కేంద్రం ముందడుగు**
**ఏపీలోని అమరావతి రీజియన్‌లోనూ కొనసాగుతున్న ట్రయల్ రన్**
**ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ఈ వ్యవస్థ అత్యంత కీలకం**
**కేవలం వ్యవస్థ పనితీరు పరిశీలనకే.. యూజర్లు ఏమీ చేయనక్కర్లేదు**




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. శనివారం ఉదయం నుంచి వేలాది మంది ఫోన్లకు పెద్ద శబ్దంతో కూడిన హెచ్చరిక సందేశాలు రావడమే దీనికి కారణం. అయితే, ఇది చూసి ప్రజలెవరూ భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కేంద్ర సమాచార శాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేశాయి. విపత్తుల సమయంలో ప్రజలను తక్షణమే అప్రమత్తం చేసేందుకు ఉద్దేశించిన 'సెల్ బ్రాడ్ కాస్ట్ అలర్ట్ సిస్టమ్'ను

..మిగతా 2లో